శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## భోగిపండుగ వేడుకల్లో మాజీ మంత్రి నారాయణ

**నెల్లూరు, జనవరి 14, ప్రభాతవార్త- వైద్యం** నగరంలోని 3,48వ డివిజన్‌లలో జరిగిన భోగి వేడుకల్లో మాజీ మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ నేత టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసు లురెడ్డితో కలిసి పాల్గొన్నారు. స్థానిక యువత, పిల్లలు, పెద్దలతో కలిసి సంతోషంగా భోగి మంటలు వేసిన నారాయణ రాష్ట్ర ప్రజలందరికి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెచ్చని భోగిమంటలతో ప్రారంభమై, పెద్దలను గుర్తు చేసుకుంటూ పెద్ద పండుగను జరుపుకొని, కమ్మని రుచుల కనుమతో ముగిసే సంక్రాంతి ప్రతి ఇంటా నవక్రాంతిని నింపాలని అభిలాషించారు. రైతన్నలు, ప్రజల జీవితాల్లో ఈ సంక్రాంతి మరింత మేలును చేకూర్చాలని, ఆ భగవంతుడు సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో విస్తరంగా వర్షాలు కురిసి పుష్కలంగా పంటలు పండి, పాడి పంటలతో సుభిక్షంగా అన్నదాతలు సంతోషంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ సుపరిపాలన కోసం రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం విజయకేతనం ఎగురవేయాలని అభిలాషించారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే ప్రజా సంక్షేమ పథకాలన్నింటిని తిరిగి కొనసాగిస్తామని, ప్రజారంజక పరిపాలన అందిస్తామని చెప్పారు. నెల్లూరులో ఆగిపోయిన అభివృద్ధి పనులన్నింటిని రానున్న టీడీపీ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని ఘంటాపథంగా చెప్పారు. ఇందుకు ప్రజలంతా టీడీపీకి మద్దతు పలకాలని ఆయన కోరారు. కోటంరెడ్డి మాట్లాడారు భోగి మంటల్లో... ఎందుకూ పనికి కాని.. వైసీపీ ప్రభుత్వాన్ని వేసి కాల్చేసి.. కొత్త ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని ప్రజలకి పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలందరికి త్వరలోనే మంచి రోజులు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మామిడాల మధు, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగా గోదాదేవి కళ్యాణం



**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరులో వెలసియున్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో పుష్య మాస సుద్ద తదియఆదివారం రాత్రి ఆలయ ప్రాంగణంలో శ్రీ గోదాదేవి కళ్యాణ కార్యక్రమాన్ని రుత్వికులు శ్రీకాంత్‌సా వ్యమి, నాగారాజ స్వామి ఆధ్వర్యంలో సంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు గోదాదేవి కళ్యాణ విశిష్టను నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని కనులారాగాంచిన చెవులారా విన్న ఇహలోక్త ముక్తి ప్రాప్తి కలుగుతుందని రుత్వికులు వివరించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ ఛైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, దేవాదాయ శాఖ ప్రతినిధి సంపూర్ణమ్మ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీ మాడిశెట్టి వెంకట్రావు, జయంతి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## కోడిపందాల స్దావరాలపై దాడులు నిర్వహించిన పోలీసులు



**ఉదయగిరి,జనవరి14,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని పోలీస్‌స్టేషన్లో ఎస్సై ఇంద్రసేనారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు సూచనల మేరకు ఉదయగిరి మండల పరిధిలోని పలు గ్రామాల్లో అందిన పక్కా సమాచారం మేరకు కోడిపందాలా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పోలీసులు నిర్వహించిన ఈ దాడుల్లో వెంకటరావుపల్లి గ్రామానికి చెందిన 7మంది కోడిపందెం రాయుళ్లని,ఒక కోడిని 7150రూ నగదును స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆర్లపడియ గ్రామంలో నిర్వ హించిన దాడుల్లో నలుగురు కోడిపందెంరాయుళ్ళు,రెండు కోళ్ళు ,4150రూ నగదు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. వారందరిమీద కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్ల ఆయన తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల్లో పండుగను పురస్కరించుకుని కోడి పందెం, జూదం, పేకాట లాంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలు ఎవ్వరు నిర్వహించినా ఉపేక్షించేదిలేదని కఠినంగా వ్యవహరించారు. ఏఎస్సై శ్రీనివాసులు,కానిస్టేబుల్ అశోక్,ప్రశాంత్,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎఫ్,ఐ,డీ.వై.ఎఫ్,వై ఆధ్వర్యంలో ఆటల పోటీలు




**ఉదయగిరి,జనవరి14,ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని పండగానిపల్లెలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎస్.ఎఫ్.ఐ,డి,వై.ఎఫ్,ఐ ఆధ్వర్యంలో పలు క్రీడాపోటీలను నిర్వహించినట్లు సిపిఐ నాయకులు కాకు వెంకటయ్య తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణాల నుండి పల్లెలకు వచ్చిన యువతకు సరదాగా ఈ పోటీలు నిర్వహించినట్లు, ప్రజలందరూ మమేకమై మంచి వాతావరణం ఏర్పడటానికి క్రీడలు దోహదం చేస్తాయని తెలిపారు. ప్రజలందరూ సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరారు.

## విశ్వనాధరావుపేటలో ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభించిన పసుపులేటి



**బిట్రగుంట, జనవరి 14 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేటలో విశ్వనాధరావుపేట రైల్వే తెలుగు మీడియం స్కూల్ పూర్వ ఫుట్‌బాల్ క్రీడాకారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లెజండ్స్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ఆదివారం పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పసుపులేటి సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పసుపులేటి సుధాకర్ పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా పసుపులేటి మాట్లాడారు. బిట్రగుంటలో రైల్వే అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఇక్కడ 850 ఎకరాల్లో రైల్వే ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఇప్పటికే తాను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు ఈ పరిశ్రమల కోసం అవసరమైతే తన సొంత నిధులను వెచ్చించడానికైనా తాను సిద్దంగా వున్నానని తెలిపారు. కావలి నియోజకవర్గ ప్రజల భవిష్యత్ తనకు ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## కోడి పందాలు ఆడుతున్న ఐదు మంది అరెస్ట్



**కావలి రూరల్, జనవరి 14 ప్రభాతవార్త** కావలి మండలం పెద్దరం ఫారెస్ట్ ఏరియాలో కోడి పందాలు ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఆదివారం కావలి రూరల్ సిఐ కె.శ్రీని వాసరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో కోడి పందాలు ఆడుతున్న ఐదు మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రెండు కోళ్లు, 5 వేల 900 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.

## కొండాపురంలో ఘనంగా భోగి పండుగ



**కొండాపురం, జనవరి 14 ప్రభాతవార్త** కొండాపురం మండలంలో ఆదివారం ప్రజలు ఘనంగా భోగి పండుగను జరుపుకున్నారు. ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేసుకున్నారు. ఇతర ప్రాంతాలలో వుంటున్న మండల వాసులు సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్వగ్రామాలకు తరలివచ్చారు. గ్రామాలలో సందడి వాతావరణం నెలకొనింది. సోమవారం సంక్రాంతికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# రాష్ట్రస్థాయి ఎడ్ల విజేత కోవూరు ఎడ్ల జట్టు







**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూరు రోడ్డు అరవింద రైసుమిల్లు ప్రాంతంలో ఆదివారం భోగి పర్వదినం సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఎడ్ల పోటీల్లో నెల్లూరు జిల్లా కోవూరు మ ండలానికి చెందిన చెన్నకేశవుల ఎడ్ల జట్టు ప్రధమ బహుమతిని కైవసం చేసుకొంది. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు, ఎస్సైలు రంగనాథ్ గౌడ్, వీరేంద్రబాబులు, నిర్వాహకులు మల్లిఖార్జునరెడ్డి, సురేష్‌రెడ్డి, తదితరులు బహుమతులను అందచేశారు.

**విజేతలు వీరే...** నెల్లూరు జిల్లా కోవూరు మండలానికి చెందిన చెన్నకేశవుల ఎడ్ల జట్టు మొదటి బహుమతిని కైవసం చేసుకొంది. ఈ బహుమతిని నారపరెడ్డి శ్రీనివాసులురెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు సోమశేఖర్‌రెడ్డిచే రూ.15,116 , వెండి కప్పును అందచేశారు. అదే విధంగా రెండో బహుమతి సాధించిన చాముండేశ్వరి సీ ఫుడ్స్ గంగపట్నం ఎడ్ల జట్లుకు దండి వీరరాఘవయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి సుబ్బమ్మ, కుమారులు రూ.13,116 అందచేశారు. దివంగత పెద్ది ప్రభావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మారుతి నాగార్జున, కుటుంబ సభ్యులు నిఖిల్‌లు వెండి కప్పును, తృతీయ బహుమతి సాధించిన పాటూరు గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయం ఎడ్ల జట్టు సాధించారు. ఈ జట్టుకు రూ.10,116లను దివంగత గాదిరాజు ప్రభాకర్‌రావు జ్ఞాపకార్థం వారి తమ్ముడు గాదిరాజు భాస్కర్‌రావు తనయుడు జీవన్‌కృష్ణ అందచేయగా, వెండి కప్పును దివంగత పొబ్బారెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మల్లిఖార్జునరెడ్డి, నరేంద్రరెడ్డిలు అందచేశారు. నాల్గవ బహుమతి బాపట్ల జిల్లా కంకటపాలెంకు చెందిన అభయాంజనేయ స్వామి ఎడ్ల జట్టుకు రూ.8,116లను దివంగత శిగినం ఆదిశేషయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆదినారాయణచే అందచేయగా వెండి కప్పునుదివంగత సాయం వరదయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కృష్ణచైతన్య తరపున మారుతీ నాగార్జున, నిఖిల్ అందజేశారు. ఐదవ బహుమతిని కోవూరుకు చెందిన శ్రీ వీరాంజనేయ స్వామి ఎడ్లజట్టు కైవసం చేసుకుంది. రూ.6,116లను దివంగత గడ్డం చిన్న వెంగల్‌రెడ్డి జ్ఞాపకార ం వారి కుమారుడు వేణుచే పంపిణీ చేశారు. వెండి కప్పును దివంగత కైలాసం పద్మావతమ్మ జ్ఞాపకార్థం భర్త గోపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు మల్లికార్జున్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, తాటిపర్తి విజయకుమార్‌రెడ్డి, ఎం. రమణారెడ్డి, ఎస్‌కే బాబు, వివిధ పార్టీ నేతలు , పాటు రాష్ట్ర నలుమూలల నుంచి ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో అభిమానులు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

# 2024లో టీడీపీ విజయం ఖాయం

**నెల్లూరు వైద్యం, జనవరి 14, ప్రభాతవార్త** స్థానిక వెంకటేశ్వరపురంలో నారాయణాస్ ట్రోపి క్రికెట్‌టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి ఆదివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మైదానంలో కోటంరెడ్డి బౌలింగ్ వేస్తే నారాయణ బ్యాటింగ్ ఆడి సిక్స్‌లు కొట్టారు. దీంతో మైదానం మొత్తం ఈలలు, కేరింతలతో క్రీడాకారులు, అభిమానులు రచ్చరచ్చ చేశారు. ఇరువురు కొద్ది సేపు క్రికెట్ ఆడి క్రీడాకారుల్ని ఎంతో ఉత్సాహపరిచి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం పొంగూరు నారాయణ మాట్లాడుతూ క్లష్టర్ ఇన్‌ఛార్జీ జహీర్ గత మూడేళ్లుగా సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. మొత్తం ఈ టోర్నమెంట్‌లో 36 టీంలు పాల్గొంటు న్నాయని తెలిపారు. యువత చెడు వ్యసనాల వైపు పోకుండా గేమ్స్ ఆడటం వల్ల మానసిక శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడాకారులు మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు వెళ్లేందుకు ఎంతో తోడ్పాటునిస్తాయన్న ఉద్దేశంతో గత మూడేళ్లుగా క్రమం తప్పకుండా టోర్నమెంట్ నిర్వ హిస్తుండటం ప్రశంసనీయమన్నారు. ఈ టోర్నమెంట్ ఇలానే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. 2014 -19 టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో క్రీడా పోటీలను ఎంతో ప్రోత్సహించారని గుర్తు చేశారు. అప్పట్లో అచ్చెంనాయుడు మంత్రిగా ఉన్నారని, ప్రతి జిల్లాలో స్టేడియం నిర్మించుకునేందుకు రూ.5కోట్లు చొప్పున మంజూరు చేయడం జరిగిందన్నారు. 2024లో ఖచ్చితంగా టీడీపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కోటంరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్‌ని ఇంత అద్భుతంగా నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. మాజీ మంత్రి, కాబోయే డిప్యూటీ సీఎం పొంగూరు నారాయణ ఈ టోర్నమెంట్ రావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని కోటంరెడ్డి పొగడ్తలతో ముంచెత్తారు. అభివృద్ధికి మారు పేరు నారాయణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, క్లష్టర్ ఇన్‌ఛార్జీ జహీర్, టోర్నమెంట్ ఆర్గనైజర్లు పి.శ్రీనివాస్, వై.చంద్రమౌళి, షేక్ అబ్బాస్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మిక ఉద్యోగులకు తీపికబురు

**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరులోని షుగర్ ఫ్యాక్టరీకి చెందిన కార్మిక ఉద్యోగులకు రావాల్సి న జీతాల బకాయిల విషయమై ఇటీవల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రత్యేకంగా కలిసి ఈ విషయాన్ని వివరించారని, ఇందుకు ఆయన ప్రత్యేకంగా స్పందించి బకాయిల విడుదలకు ఆదేశాలు ఇచ్చారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి బిజీగా ఉన్నా ఈ బకాయిల విషయమై సీఎంవో కార్యాలయంలో ఉన్న ధనుంజయరెడ్డిని కూడా ప్రత్యేకంగా ఎమ్మెల్యే కలిశారన్నారు. ఇప్పటికే ఆ విషయమై ముఖ్యమంత్రి కూడా ఆదేశించి ఉన్నారని, జనవరి నెలాఖరులోగా కార్మిక ఉద్యోగులకు రావాల్సి న 22.34 కోట్ల బకాయిలను విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశించి ఉన్నారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రికి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి షుగర్ ఫాక్టరీ కార్మిక ఉద్యోగుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, పడుగుపాడు సొసైటీ ఛైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, షుగర్ ఫాక్యరీకి చెందిన కార్మిక యూనియన్‌కు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.



## వాడవాడలా భోగిమంటలు



ఫోటోలు :నందా మాల్యాద్రి





## 23వ వార్డులో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

**కావలి రూరల్, జనవరి 14 ప్రభాతవార్త :** కావలి పట్టణం 23వ వార్డు వెంగళరావునగర్‌లోని వంద అడుగుల రోడ్డులో వార్డు మాజీ కౌన్సిలర్, కావలి పట్టణ జెసిఎస్ కన్వీనర్ కనపర్తి రాజశేఖర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు భారీ స్థాయిలో పాల్గొని పోటాపోటీగా ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మిలు పాల్గొని ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలను అభినందించారు. పోటీలలోని విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం అక్కడికి విచ్చేసిన ప్రజలకు, మహిళలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో ప్రశాంతంగా జీవనం సాగించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గంధం ప్రసన్నాంజనేయులు, తిరివీధి ప్రసాద్, షాహుల్ హమీద్, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, షేక్ అబ్దుల్లా, వైసిపి నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వీరాంజనేయస్వామి ఉత్సవాలు



**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరులో వెలసియున్న శ్రీ వీరాంజేయస్వామి దేవస్థానంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పునుగుంట శేషురెడ్డి దంపతులు వ్యవహరించారు.

## కోవూరు మండల బీజేపీ అధ్యక్షుడిగా సుబ్బారావు



**కోవూరు, జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరు మండల భారతీయ జనతాపార్టీ నూతన అధ్యక్షుడిగా కోవూరు పట్టణానికి చెందిన పోలిశెట్టి సుబ్బారావును నియమిస్తూ ఈ మేరకు ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిందని, పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ రాఘవేంద్రరావు, పార్టీ నాయకులు చక్రవర్తి, తదితరులు ఉన్నారు.

## కోడి పందాల స్థావరాలపై దాడులు

**సంగం జనవరి 14 ప్రభాతవార్త :** సంగం మండలం మర్రిపాడు గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో కోడి పందాల స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. కోడి పందాలు ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 13 కోళ్లను 18,880 రూపాయాలు నగదు స్వాధీనం చేసుకున్నారు.

## జగనన్న ప్రభుత్వం సంక్రాంతి కానుకలు ఇవ్వకపోవడం అన్యాయం



**బిట్రగుంట, జనవరి 14 ప్రభాతవార్త :** జగనన్న ప్రభుత్వం సంక్రాంతి కానుకలు ఇవ్వకపోవడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. బోగోలులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడారు. గత టిడిపి పాలనలో సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ లాంటి పండుగలకు 1500 రూపాయలు విలువ చేసే కేజి చింతపండు, కేజి నూనె, అరకేజి నెయ్యి, కేజి కందిపప్పు, కేజి బెల్లం వంటి పదార్థాలు చంద్రన్న కానుకల పేరిట ప్రతి సంవత్సరం ఇచ్చే వారన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పేద వారిని ఆర్థికంగా దెబ్బతీయడమే కాకుండా సర్వనాశనం చేశారని విమర్శించారు. జగనన్నకు పేద వారి కళ్లల్లో ఆనందం కన్నా వారిని చీకట్లో నెట్టడమే ప్రధానంగా పెట్టుకుని పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. గ్రావెల్, ఇసుక మాఫియా ద్వారా కోట్ల రూపాయలు సంపాదించిన ఒక్కో ఎమ్మెల్యే రాష్ట్ర వ్యాప్తంగా పేద వారికి కానుకలు ఇవ్వవచ్చువన్నారు. తన పార్టీ వారే సంపాదించుకునే విధంగా ప్రణాళికలు రూపొందించి పేద వారిని గాలికొదిలేశారన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద వినతి పత్రం వుంచారు. ఈ కార్యక్రమంలో జ్యోతి రాఘవులు, నాటకరాణి వెంకటాద్రి, ఫిలిప్, దుగ్గిరాల, తిరువళ్ళూరు తదితరులు పాల్గొన్నారు.

## మాతమ్మను దర్శించుకున్న టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డి



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని 12వ వార్డు అరుంధతీయపాళెంలో వేంచేసి వున్న మాతమ్మ అమ్మవారిని కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, టిడిపి నేత దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికి సత్కరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరుంధతీయపాళెంలోని ప్రతి ఒక్కరిని ఆయన పేరుపేరున పలకరించారు. భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కబడ్డీ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన కలిగిరి టీమ్

**వింజమూరు, జనవరి14, ప్రభాతవార్త :** వింజమూరు మండలం తక్కెళ్ళపాడులో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో కలిగిరి టీమ్ విజేతగా నిలిచింది. ఆదివారం విజేతలైన టీమ్ సభ్యులకు వైఎస్ఆర్‌సిపి నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి , బసిరెడ్డి జయంతిరెడ్డి , మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండారెడ్డిలు నగదు బహుమతిని అందజేశారు. విజేతైన కలిగిరి టీమ్‌కు 10వేల రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన తక్కెళ్ళపాడు టీమ్‌కు 7వేల రూపాయలు అందజేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు శశికుమార్, చరణ్‌కుమార్ , స్థానిక వైసిపి నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కొండలరావ్‌లు పాల్గొన్నారు.

## భోగి మంటల్లో నోటీసులు దగ్ధం చేసిన అంగన్వాడీలు



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త :** తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు, హెల్పర్లు ప్రభుత్వ నోటీసులు భోగి మంటల్లో వేసి దగ్గం చేసి నిరసనలు వ్యక్తం చేశారు. కావలి ఆర్డీవో కార్యాలయం ఎదురుగా అంగన్వాడీలు, హెల్పర్లు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 34వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు రఘురావమ్మ, విజయలత, సుభాషిణి, బిందు, సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, జి.మధుసూదన్‌రావు, పి.తిరుపాలు, తదితరులు పాల్గొని మాట్లాడారు. సమ్మెను విఫలం చేసేందుకు ప్రభుత్వం రకరకాలుగా ఇబ్బందులు పెడుతూ బెదిరింపులకు పాల్పడిందన్నారు. ఎస్మా చట్టాన్ని ప్రవేశపెట్టి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఉద్యోగాల నుండి తొలగిస్తామని నోటీసులు కూడా ఇచ్చారన్నారు. తమ డిమాండ్లను సాధించేంత వరకు ఉద్యమం ఆగదంటూ భోగి మంటల్లో నోటీసులు దగ్గం చేసి హెచ్చరికలు చేశారు. ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని, సమస్యలు పరిష్కరించకపోతే ఈ ప్రభుత్వం ఇంటి బాట పట్టకతప్పదని హెచ్చరించారు. సిఐటియు అండతో ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.

## స్నేహ ధర్మానికి రెడ్‌సెల్యూట్



**వింజమూరు ,జనవరి14, ప్రభాతవార్త :** నేటి సమాజంలో మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనన్న నానుడికి నిలువెత్తు సాక్ష్యాలుగా ఉన్న తరుణంలో తమ ప్రాణ మిత్రులు వీరదిమ్మె మనోహర్‌రెడ్డి, బుర్రా వంశీరెడ్డిలు ఏడు సంవత్సరాల క్రితం మృతి చెందగా వారి జ్ఞాపకార్థం ఇప్పటికీ జనవరి 14న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న వారి మిత్ర బృందం తమ మిత్రులను సజీవులుగా చేస్తూ సమాజంచే రెడ్‌సెల్యూట్ అందుకుంటున్నారు. ఆదివారం స్థానిక వివేకానంద కళాశాలలో మనోహర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డిల జ్ఞాపకార్థం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం లో సుమారు 150మంది పాల్గొని రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా ఐఆర్‌సి కమిటీ ఛైర్మెన్ మద్దూరు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మనోహర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డిలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాల్లో చేరి అతి తక్కువ కాలంలోనే పండుగ సమయంలో స్వగ్రామానికి వస్తున్న సమయంలో రోడ్డుప్రమాదంలో మృతిచెందారన్నారు. ఆనాటి నుండి వారి మిత్ర బృందం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ వారిని సజీవులను చేస్తున్నారన్నారు. కేవలం వాట్సప్ సమాచారంతో పెద్ద ఎత్తున రక్తదాతలు ముందుకు వచ్చి రక్తం దానం చేయడం పట్ల ఐఆర్‌సిఎస్ యూనిట్ అభినందనలు తెలిపారు. అనంతరం వారికి సర్టిఫికేట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో ఐఆర్‌సిఎస్ కమిటీ వైస్‌ఛైర్మెన్ కె.వి.రత్నం, కోశాధికారి టి.కృష్ణారెడ్డి, నెల్లూరు రెడ్‌క్రాస్ సభ్యులు వి.భాస్కర్‌రెడ్డి, సాయిరాం, ఇసి మెంబర్లు ఎం.రాజగోపాల్‌రెడ్డి , హజరత్, సుజిత్ ,నరేష్, చంద్ర, ప్రధాన కార్యదర్శి వి.శివకోటారెడ్డి, మనోహర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డిల మిత్రబృందం పాల్గొన్నారు.

## వాడవాడలా భోగిమంటలు



**వింజమూరు, జనవరి14, ప్రభాతవార్త :** సంక్రాంతిలో మొదటి పండుగ అయిన భోగి పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున దట్టమైన పొగమంచు ఒకవైపు, మరో వైపు భోగిమంటలు వేయడం వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. కొత్త అల్లుళ్ళతో , చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలని భోగి పండ్లు పోసి పండుగను ఆనందంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వదినంలో భాగంగా పుట్టింటికి చేరిన ఆడపిల్లలు, కొత్త అల్లుళ్ళతో భోగి పండుగ ఘనంగా నిర్వహించారు. అనంతరం రంగు రంగుల రంగవల్లులు తీర్చిదిద్దారు. ఆలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మానసికొల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయి



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త :** క్రీడలు మానసికొల్లాసానికి, దేహదారుడ్యానికి ఎంతగానో దోహదపడతాయని కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, పారిశ్రామికవేత్త, టిడిపి నేత దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ యువత నిర్వహిస్తున్న కావలి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఆయనను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అనంతరం మాట్లాడారు. మనసును నియంత్రించుకోవడానికి క్రీడలు చాలా అవసరమన్నారు. కులమతాలకు అతీతంగా స్నేహ బంధాలు పెంచుకునేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. క్రీడలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## సంక్రాంతి సంబరాల్లో బియంఆర్

**అల్లూరు, జనవరి 14 ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు తన స్వగ్రామమైన ఇస్కపల్లిలో ఆదివారం సంక్రాంతి సంబరాల్లో కుటుంబ సభ్యులతో పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. సంక్రాంతిని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు, క్రికెట్, వాలీబాల్ వంటి పోటీలను గత రెండు రోజుల నుంచి నిర్వహించి సంక్రాంతి రోజున బీద మస్తాన్‌రావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బియంఆర్ మాట్లాడుతూ సంక్రాంతి అంటే నలుగురు కలిసి ఒకే చోట ఆనందంగా జరుపుకునే పండుగ అని తెలిపారు. సాంప్రదాయాలు పాటిస్తూ తన స్వగ్రామంలో సంక్రాంతిని జరుపుకోవడం సంతోషంగా వుందన్నారు. బియంఆర్‌ని కలిసేందుకు స్థానికులు, రాజకీయ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

## శకునాలపల్లిలో వీధిదీపాలు ఏర్పాటు చేసిన సర్పంచ్

**ఉదయగిరి, జనవరి14, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం శకునాలపల్లి గ్రామంలో సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి వీధిదీపాలను ఏర్పాటు చేశారు. పలువురు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు వెంటనే స్పందించిన ఆయన తక్షణమే గ్రామంలో వీధిదీపాల పునరుద్ధరణకు నడుం బిగించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శకునాలపల్లి గ్రామంలోదాదాపు 100వీధి స్తంబాలపై చెడిపోయిన వీదిలైట్ల స్థానంలో కొత్త లైట్లు ఏర్పాటు చేశామని, అలాగే కొత్తగా ఏర్పాటైన స్తంబాలమీద కూడా వీధిదీపాలు ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూశామని తెలిపారు. గ్రామంలో ఏ ప్రాధమిక సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకుని వస్తే వెంటనే పరిష్కరించడానికి సిద్ధంగాఉన్నానని శకునాలపల్లి గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని ఆయన తెలిపారు.

## చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల ప్రతుల్ని దగ్ధం చేసిన తెలుగు తమ్ముళ్లు



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అరాచక, ఆటవిక పాలనలో తీసుకొచ్చిన జీవోల ప్రతుల్ని భోగి మంటల్లో దగ్ధం చేయడం జరిగిందని తెలుగుతమ్ముళ్లు తెలిపారు. కావలి టిడిపి కార్యాలయం వద్ద ఆదివారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు 'భోగి సంకల్పం' అనే కార్యక్రమాన్ని టిడిపి నేతలు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, ఎస్.కె.మస్తాన్, మొగిలి కల్లయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతుందన్నారు. జీవో నెం 1, అంగన్వాడీ కార్యకర్తల మీద ఎస్మా చట్టం ప్రయోగించడం, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసుల ప్రతుల్ని భోగి మంటల్లో వేసి దగ్ధం చేశామన్నారు. వైసిపి అరాచక పాలన అంతం కావాలన్నారు. సైకో పోవాలి...సైకిల్ రావాలి అని తెలిపారు. ఈ రాష్ట్రంలో నాలుగున్నర సంవత్సరాలుగా విధ్వంసకర పరిపాలన కొనసాగిస్తూ అన్ని వర్గాల ప్రజల్ని రోడ్ల పాలు చేసిన ఘనత జగన్‌రెడ్డికి దక్కిందన్నారు. చీకటి జీవో వన్‌ని తీసుకొచ్చి ఎక్కడా బహిరంగ సభలు కానీ ప్రచారాలు కానీ నిర్వహించకుండా ప్రతిపక్షాల గొంతుల్ని అణిచివేసేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నం చేసిందన్నారు. జగన్‌రెడ్డికి ఇదే చివరి సంక్రాంతి పండుగ అన్నారు. రానున్న ఎన్నికలలో రాష్ట్ర భవిష్యత్ కోసం, మన బిడ్డల భవిష్యత్ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నారా చంద్రబాబునాయుడుని ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలని పిలుపునిచ్చారు. కావలి నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## దుత్తలూరులో కారు ప్రమాదం పలువురికి గాయాలు



**దుత్తలూరు, జనవరి14, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలోని దుత్తలూరు మండలంలో పిల్లాపేరు వాగు సమీపంలో ఆదివారం ఉదయం కారు ప్రమాదం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు తెల్లవారుజామున 4:30గంటల సమయంలో కారు డ్రైవర్ నిద్రమత్తులో ఉన్న కారణంతో కారు బోల్తాకొట్టిందని తెలిపారు. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం పామూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. బెంగుళూరు నుండి లింగసముద్రం మండలం తిమ్మారెడ్డిపల్లె గ్రామానికి వెళ్తున్న కారుకు ఈ ప్రమదం జరిగిందని, ప్రమాద సమయంలో కారులో ఐదుగురు ఉన్నట్లు వారు తెలిపారు.

## దుత్తలూరులో ద్విచక్ర వాహన ప్రమాదం ఒకరికి తీవ్ర గాయాలు



**దుత్తలూరు, జనవరి14, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలోని దుత్తలూరు మండలంలో గల తెడ్డుపాడు గ్రామంలో ముందు వెళ్తున్న డిసిఎమ్ వ్యాన్‌ను వెనుక నుండి ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలై య్యాయి. వారిలో ఒకరి పరిస్థితి ఆందోళన కరంగా ఉందని పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు క్షతగాత్రులను 108వాహనం ద్వారా ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. దుత్తలూరు చెందిన ఇరిగల్ల వెంగయ్య ఆయన కుమారుడు మధు ఇద్దరు ద్విచక్ర వాహనంపై నెర్రవాడ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇరిగిల వెంకయ్యకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స నిమత్తం ఆత్మకూరు వైద్యశాలను తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## విపిఆర్‌కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన గాజుల షర్ఫుద్దీన్



**ఉదయగిరి, జనవరి14, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలానికి చెందిన వైసీపీ యువ నాయకులు షేక్.గాజుల తాజుద్దీన్ రాజ్యసభ సభ్యులు, జిల్లా వైసీపీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని మర్యాద పూర్వకం గాకలిసారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్‌వింగ్ జనరల్ సెక్రటరీ షేక్.గాజుల షర్ఫుద్దీన్ మాట్లాడుతూ ఉదయగిరి పట్టణ సమస్యలపై చొరవ చూపాలని, అలాగే ఉదయగిరి మండల రాజకీయ పలు సమస్యలమీద ఆయనతో చర్చించినట్లు తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఉదయగిరి అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారని చెప్పారు. రాజ్యసభ్యసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ డాక్టర్ షేక్.మస్తాన్, వర్కర్స్ యూనియన్ మొగల్‌ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## కొండాయపాలెంలో గొర్రెలకు వింతవ్యాధి



**ఉదయగిరి, జనవరి14, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని కొండాయపాలెం పంచాయతీ పరిధిలో వింతవ్యాధితో గొర్రెలు మృతిచెందుతున్నట్లు రైతులు తెలిపారు. ఎలాంటి అనారోగ్య కారణాలు లేకుండానే ఉన్నట్లుండి గొర్రెలు కిందపడి చనిపో తున్నాయని వారు తెలిపారు. ఈ హటాత్ పరిణామానికి ఏమి చేయాలో దిక్కుతోచని రైతులు లబోదిబోమంటూ అధికారు లకు తెలియబరిచారని, అధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులకు విషయాన్ని వివరించారని తెలిపారు. గ్రామంలోని రైతుగట్టిబోయిన వెంకటయ్య మాట్లాడుతూ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి గొర్రెల మృతికి కారణమైన వ్యాధిని అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.




## వైఎస్ఆర్‌టిఎ క్యాలెండర్‌ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

**కావలి రూరల్, జనవరి 14 ప్రభా తవార్త** కావలి శాసన సభ్యులు రా మిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదివారం తన ని వాసంలో వైఎస్ఆర్‌టిఎ జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్క రిం చా రు. అనంతరం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమా ర్‌రెడ్డికి పూలబొకెను అందజేసి సం క్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి దు శ్సాలువాతో ఘనంగా సత్కరిం చారు. వైఎస్ఆర్‌టిఎ ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సంక్రాంతి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి కేతిరెడ్డి జగ దీశ్వరరెడ్డి, వైఎస్ఆర్‌టిఎ జిల్లా ప్రధాన కార్యదర్శిఎస్. కె. మునీర్‌జాన్, సుధాక ర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, జిల్లా ఉ పా ధ్యక్షులు మధుసూదనరావు, భాస్కర్ నారాయణ, జిల్లా కార్యదర్శులు జిలాని బాషా, నజీమ్, రఫి, రామకృష్ణ, మస్తా న్‌వలి, సురేష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రవికాంత్, శ్రీనివాసులు, బాష, రజ ని, గురుకులం రాష్ట్ర ఉపాధ్యక్షులు రా ఘవ, శ్రీనివాసులు, కాంతారావు, తది తరులు పాల్గొన్నారు.




## ఘనంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు ప్రారంభం



**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూ రు రోడ్డులో ఉన్న అరవింద రైసుమిల్లు ప్రాంతంలో సం క్రాంతి పర్వదినం సందర్భంగా ఆదివారం రాష్ట్రస్థాయిలో ఎడ్ల ప్రదర్శన పోటీలను సంప్రదాయబద్దంగా నిర్వ హిం చారు. ఈ పోటీలనీ రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, పారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్రాంతి పర్వది నం సందర్భంగా కనుమరుగవుతున్న సంస్కృతి సంప్రా దా యలకు పెద్ద పీట వేసిందన్నారు. గత మూడు దశాబ్దాలుగా కోవూరు బండ్ల సంఘం, కోవూరు రైతు సమన్వయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఈ ఎడ్ల పోటీలు నిర్వహించడం ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఉత్సా హంగా ప్రకాశం, చీరాల, బాపట్ల, తూర్పుగోదావరి, కృష్ణాజిల్లా తదితర ప్రాంతాల నుంచి కూడా రైతులు ఉత్సా హంగా రావడం జరుగుతుందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా ఈ పోటీలను కట్టుదిట్టంగా నిర్వహి స్తున్న రైతు సమన్వయ సంఘాన్ని ఆయన ప్రత్యేకంగా అ భినందించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కోవూ రు సీఐ టీవీ శ్రీనివాసరావు, ఎస్సైలు రంగనాథ్ గౌడ్, వీరేంద్రబాబులు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ అధ్య క్షు డు మల్లికార్జున్‌రెడ్డి,, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మైథిలీ థియోటర్ అధినేత వేమారెడ్డి వినీత్‌రెడ్డిలు రైతు సమన్వయ కమిటీ సంఘం సభ్యులు, మల్లిఖార్జునరెడ్డి, నరేం ద్రరెడ్డి, దేవిరెడ్డి సురేష్‌రెడ్డి , అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, తాటిపర్తి విజ యకుమార్‌రెడ్డి, ఎం. రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.







## ఉత్సాహంగా సాగిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు



**కోవూరు జనవరి 14 ప్రభాతవార్త** : కోవూరులోని కొత్తూరురోడ్డు ప్రాంతంలో అరవింద రైసుమిల్లు సమీపంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు ఉత్సా హంగా పాల్గొన్నాయి. మొత్తం 36 జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఈ పోటీలను తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో అభిమానులు ఈ ప్రాంతానికి చేరుకొన్నారు. యువత కేరింతలు, రైతు హుషారు మధ్య ఈ పోటీలు ఆద్యాంతం ప్రతి ఒక్కర్ని కనువిందు చేశాయి. మూడు కిలోమీటర్ల దూరాన్ని ఏ జట్టు అయితే తక్కువ సమయంలో వస్తుందో దీనికి ప్రథమ బహుమతి, వెండి కప్పు నగదు పారితోషకం ఉండటంతో దీనిని సాధించేందుకు ఎడ్ల జట్టు నిర్వాహకులు పోటీలు పడ్డారు. చెట్ల మీద, ఎక్కడ చూసిన అభిమానులే దర్శనమిచ్చారు. గత 35 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఎడ్ల పోటీలను నిర్వహిస్తున్నారు.. ప్రతి సంవత్సరం బోగి పండుగ సందర్భం గానే ఈ పోటీల్ని నిర్వహించడం ఆనవాయితీగా పెట్టుకొన్నారు. మొత్తం మీద ఈ ఎడ్ల పందేనికి అధిక సంఖ్యలో ప్రేక్షకులు హాజరు కావడంతో నిర్వాహకుల్లో ఎక్కడ లేని ఆనందం వెల్లివిరిసింది. బహుమతులు సాధించేందుకు ఎడ్ల జట్లు నువ్వా నేనా అంటూ పోటీ పడడం విశేషం.















## స్వరాజ్ మైదానంలో అంబేద్కర్ 125అడుగుల విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి



నెల్లూరు టౌన్, జనవరి 14, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా విజయ వా డలోని స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 125అడుగుల విగ్రహాన్ని ఈనెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించనున్నారని, ఈ ప్రారం భోత్సవ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రతి ఒక్కరూ కుల, మత, పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా తరలిరావాలని రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవ నంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం చారిత్రాత్మక ఘట్టంగా పేర్కొంటూ, దేశంలో ఎక్కడా లేని విధంగాసుమారు రూ. 400 కోట్లతో 200 ఎకరాల విస్తీర్ణంలో విజయవాడలోని స్వరాజ్య మైదానంలో నిర్మించిన 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ క్వాలిటీ ఆఫ్ లిబర్టీగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. విజయవాడకే సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచే అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రతి ఒక్కరూ కుల, మత, పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ భావజాలంతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అందరివాడైన అంబేద్కర్ స్మృతివనాన్ని అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరిని ఆకర్షించేలా అంబేద్కర్ జీవిత చరిత్ర తెలిపే మ్యూజియం, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్, స్కై లైటింగ్, ఫౌంటెన్లు, లైబ్రరీ వంటి వాటితో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దా న్నారు. మూడు వేల మంది కూర్చునే మల్టీపర్పస్ కన్వెన్షన్ హాల్ 200 మంది కూర్చునే ఓపెన్ థియేటర్, పది వేల పుస్తకాలతో కూడిన లైబ్రరీ, అంబేద్కర్ చరిత్రను భావితరాలకు తెలియజేసే విధంగా ఒక అద్భుతమైన గొప్ప కళాఖండాన్ని తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం వలన విజయవాడ నగరం ప్రజాధరణ పొందిన గొప్ప పర్యాటక కేంద్రంగా మారబోతుందన్నారు. అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవాన్ని పురష్కరించుకొని ఈనెల 19వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణంలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని, ఈ సందర్భంగా విక్టర్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవనంలో గల అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## వైభవంగా గోదాదేవి కళ్యాణం



బుచ్చి జనవరి 14 ప్రభాతవార్త కళ్యాణం... గోదా కళ్యాణం...వైభగోం శ్రీరం గరంగని అంగరంగ వైభోగం.... బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో బోగి పండుగు పురస్కరించుకొని గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసంలో తిరుప్పావాయి పఠనం చాలా ముఖ్యమైనది. బోగి పండుగ రోజున గోదాదేవి శ్రీరంగనాథుడ్ని చేరి బోగములు అందుకున్నందున ప్రతివైష్ణవాలయంలో గోదాదేవి కళ్యాణం నిర్వహిస్తారు. ఈ కళ్యాణాన్ని పెళ్లి కాని యువతలు తిలకించినట్లు అయితే వెంటనే వివాహాలు కలుగుతాయని శాస్త్రలు చెబుతున్నాయి. గోదాదేవి వ్రతం బోగి పండుగ రోజు ముగుస్తుంది. ధనుర్మాస వ్రతానికి పూర్ణాహుతే గోదాదేవి కళ్యాణం అని శాస్త్రలు చెబుతున్నాయి. గోదాదేవి కళ్యాణం తిలకిస్తే సకాల శుభాలు జరుగుతాయని అర్చకులు తెలియజేశారు. పెద్దఎత్తున మహిళలు గోదాదేవి కళ్యాణం తిలకించి పరవశించారు. కళ్యాణం అనంతం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మాతమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి, జనవరి 14 ప్రభాతవార్త** కావలి పట్టణం 12వ వార్డు అరుంధతీయపాళెంలో మాతమ్మ అమ్మవారిని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఈ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ చేవూ రు కిరణ్, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమా ర్‌రెడ్డి, శ్రీశైలం పాలకమండలి సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుక్కాపురంలో ముగ్గుల పోటీలు

వింజమూరు ,జనవరి14,ప్రభాతవార్త : వింజమూరు మండలం బుక్కాపురంలో సంక్రాంతి సందర్భంగా సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వా హకులు ఉపసర ్పంచ్‌కాటం రమణారెడ్డి తెలిపారు. బుక్కాపురం సచివాలయ పరిధి లోని వారు ముగ్గుల పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి ప్రథ మ బహుమతిగా వైసిపి నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి 5116 రూపాయలు, ద్వితీయ బహుమతి 3116 లను ఎంపిటిసి సభ్యురాలు బసిరెడ్డి సుమలత , తృతీయ బహుమతి 2116రూపాయలను ఎంపిటిసి సభ్యురాలు కాటం ప్రసన్న అందజేస్తారన్నారు. కావున మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొనాలని వారు కోరారు.